నాణేలతో శివలింగం

గజ్వేల్, మార్చి 7: మహా శివరాత్రిని పురస్కరించుకొని గజ్వేల్‌కు చెందిన రామ కోటి రామరాజు నాణేలతో శివలింగం చిత్రాన్ని రూపొందించారు. రూ.15 వేల నాణేలతో 10 అడుగుల భారీ శివలింగం, త్రిశూలం రూపొందించారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి

కేటీఆర్‌ను సన్మానిస్తున్న ఏకానందం

చేర్యాల, మార్చి 7: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఏకానందం కరీంనగర్‌లో కలిసి సన్మానించారు. అనంతరం ఏకానందం చేర్యాలలో విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ

సీపీ అనురాధకు పూల మొక్క అందజేస్తున్న ఏసీపీ పురుషోత్తంరెడ్డి

గజ్వేల్, మార్చి 7: గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సీపీ అనురాధను సిద్దిపేటలోని కమిషనరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. దొంగతనాలు జరగకుండా చూడాలని, వచ్చే ఎంపీ ఎన్నికలపై దృష్టిసారించాలన్నారు.

పశువుల అంగడికి వేలం

హుస్నాబాద్ టౌన్, మార్చి 7: హుస్నాబాద్ పశువుల అంగడి వేలం ఈనెల 12న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అంగడివేలంలో పాల్గొనేవారు ఈనెల 11న సోమవారం సాయంత్రం ఐదుగంటల వరకు రూ. ఐదులక్షలు నగదు లేదా డీడీని మున్సిపల్ కమిషనర్‌పేరిట చెల్లించాలని కమిషనర్ పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు తప్పనిసరిగా రూ. మూడువేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

పురుగు మందు తాగి యువతి మృతి

మిరుదొడ్డి, మార్చి 7: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో యువతి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అందె గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దండ బోయిన శ్యామల, స్వామి దంపతుల కూతురు మానస (19) ఇంటర్ చదివి ఇంటి వద్దనే ఉంటుంది. కొద్ది రోజులు కడుపు నొప్పితో బాధపడింది. ఈ నెల 5న తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో పురుగుల మందు తాగింది. చికిత్స పొందుతూ మృతి చెందింది.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటుయగు ఉండ్రాళ్ళ మౌనిక, భర్త: మహిందర్, నివాసం: సిద్దిపేట్ గారిని గొట్టే శ్రీలత, భర్త: కీ.శే. రమేష్ కుమార్, నివాసం: ఇంటి నం.18-19-177, ప్రశాంత్ నగర్, సిద్దిపేట్ పట్టణం మరియు జిల్లా గారి వద్ద వారి యొక్క ఆస్తి సర్వే నంబర్ 1154/2లో గల ఇంటి నంబర్ 18-19-177 గల ఇల్లు విస్తీర్ణం 159 చదరపు గజాలు ప్రశాంత్‌నగర్, సిద్దిపేట్ పట్టణం మరియు జిల్లాలో గల దానిని నా క్లయింటుయగు ఉండ్రాళ్ళ మౌనిక, భర్త మహిందర్ గారు కొనుగోలు చేసి విక్రయ ఒప్పంద పత్రం వ్రాసుకొని వారికి పెద్ద మొత్తంలో నగదు ఇచ్చియున్నారు. కనుక ఇట్టి విక్రయ ఆస్తిపై ఎవరికైనా, ఎటువంటి ఆక్షేపణలు ఉన్నచో వారు ఇట్టి ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోపు నా యొక్క కార్యాలయంలో సంప్రదించగలరు. ఆ తరువాత వచ్చిన ఆక్షేపణలు పరిగణనలోకి తీసుకొనబడవు.

సం/- సిద్దమల్ల రాజేశ్
న్యాయవాది, సిద్దిపేట
ఫోన్: 8008105339

రాయపోల్: ముస్తాబైన ఉమా పార్థివేశ్వర ఆలయం

జగదేవ్‌పూర్: తీగుల్‌లో శివరాత్రికి ముస్తాబవుతున్న శివాలయం

మహాశివరాత్రికి ఆలయాలు సిద్ధం

పలు చోట్ల ప్రారంభమైన జాతరలు ■ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి

మహా శివరాత్రిని పురస్కరించుకొని జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. వేడుకలకు ఆలయాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, టెంట్లతోపాటు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రి భక్తుల జాగరణ కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

- సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, మార్చి 7

హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లి రాజేశ్వరస్వామి

అక్కన్నపేట: కేశవాపూర్ పార్వతీరామలింగేశ్వర స్వామి ఆలయం

హుస్నాబాద్‌టౌన్: కాశీమరకత శివాలయం



నంగునూరు: ఖాతా మహదేవస్వామి ఆలయం

నారాయణరావుపేట: బుగ్గరాజేశ్వర స్వామి ఆలయం

వివక్షను ఎదుర్కొని నిలబడితే విజయం

సిద్దిపేట టౌన్, మార్చి 7: వివక్షతను ఎదుర్కొని నిలబడితే జీవితంలో విజయం తథ్యమని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. ఎన్జీవోస్ భవన్‌లో గురువారం నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

చేర్యాల, మార్చి 7: పట్టణంలోని ప్రతిభ డిగ్రీ కళాశాలలో గురువారం మహిళల రక్షణ చట్టాలపై సీఐ శ్రీను అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ బి.అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

ముందస్తు వేడుకలు

హుస్నాబాద్, మార్చి 7: పట్టణంలోని బీఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌నాయక్ హాజరై ఉపాధ్యాయినులను సన్మానించారు.

సిద్దిపేట టౌన్: ఎన్జీవోస్ భవన్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

మహిళలను గౌరవించాలి

అక్కన్నపేట, మార్చి 7: ఎంపీపీ మాలోతు లక్ష్మీ, జడ్పీటీసీ భూక్యా మంగ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు సన్మానించారు.

వర్గల్‌లో..

వర్గల్, మార్చి7 : మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీపీ లతారమేశ్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ శైలజ తదితరులను ఘనంగా సన్మానించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

హుస్నాబాద్‌టౌన్, మార్చి 7: ధర్మవీర యోగా ఆధ్వర్యంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న వైస్‌చైర్‌పర్సన్ అనిత, కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, బోజు రమాదేవి, వాల సుప్రజను సన్మానించారు.

ఘనంగా మహిళా దినోత్సవం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), మార్చి 7 : నారీమణులు లేనిదే ప్రపంచం లేదని తహసీల్దార్ జింక జయంత్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తహసీల్‌లో మహిళా ఉద్యోగులను సన్మానించారు.

కష్టపడి చదవాలి

సిద్దిపేట టౌన్,మార్చి 7: విద్యార్థినులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని జడ్జి స్వాతిరెడ్డి ఆకాంక్షించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రాంతి పాఠశాలలో నిర్వహించిన మహిళా దినోత్సవానికి హాజరై మాట్లాడారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, మార్చి 7: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నిర్మలను మండల పరిషత్ ఉద్యోగులు సన్మానించారు. పంచాయతీ మహిళా కార్మికులకు సన్మానించారు.

మహిళా ప్రజాప్రతినిధులకు సన్మానం

గజ్వేల్, మార్చి 7: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దాసరి అమరావతి, ఎంపీటీసీలు జ్యోతిస్వామి, రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు.

క్రీడాపోటీలు

దుబ్బాక, మార్చి 7: దుబ్బాక ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు ముగ్గులు, క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపినవారికి బహుమతులు అందజేశారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

కార్యకర్తల సమావేశంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

అక్కన్నపేట, మార్చి 7 : ఈ నెల 12న కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ గ్రౌండ్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల శంఖారావ సభకు ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని దుర్గమ్మ తల్లి దేవాలయ ఆవరణలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు లక్ష్మీబీ లూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు వెల్ధి శోభరాణి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రవిందర్, నాయకులు మాలోతు బీలునాయక్, కందుల రాంరెడ్డి, జిల్లెల గాల్‌రెడ్డి, లింగాల సాయన్న, కాసర్ల అశోక్‌బాబు, మ్యాక నారాయణ, సూరంపల్లి పరశురాములు, గుగులోతు తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

అర్హులందరికీ 'గృహ జ్యోతి'

ట్రాన్స్‌కో ఎస్ఈ మోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న ట్రాన్స్‌కో ఎస్ఈ మోహన్‌రెడ్డి

హుస్నాబాద్, మార్చి 7: అర్హులైన విద్యుత్ వినియోగదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం వర్తింపజేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎస్ఈ మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం హుస్నాబాద్‌లోని డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఆధారంగా యూనిక్ నంబర్ కేటాయించారని, కొన్ని సాంకేతిక కారణాల వల్ల జీరో బిల్ రాని వినియోగదారులకు ప్రభుత్వం మళ్లీ అవకాశం కల్పించిందని చెప్పారు. మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డు కలిగిన ఒక్కో కుటుంబానికి గృహజ్యోతి పథకం వర్తిస్తుందన్నారు. రేషన్ కార్డు కలిగి ఉండి అద్దెకు ఉంటున్న వారు కూడా అర్హులేనన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వస్తుందని, ఇది దాటితే మొత్తం యూనిట్లకు బిల్లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలో 96 శాతం మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వీరందరికీ పథకం వర్తించేలా విద్యుత్‌శాఖ కసరత్తు చేస్తున్నదని వివరించారు. జిల్లాలో 3 లక్షల 5వేల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నట్లు తెలిపారు. హుస్నాబాద్ డివిజన్ పరిధిలో 27వేల మంది వినియోగదారులు ఉండగా, ఇప్పటి వరకు 13 వేల మందిని గృహజ్యోతి పథకానికి గుర్తించామన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా కరెంటు కోతలు లేవని చెప్పారు. లోవోల్టేజీ సమస్య తలెత్తకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. గృహజ్యోతి పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ.900ల సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. హుస్నాబాద్ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు బిల్ కొట్టిన వారిలో 250 మంది గృహజ్యోతి లబ్ధిదారులు 200 యూనిట్లకు పైగా వినియోగించుకున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో డీఈ మహేశ్ కుమార్, ఏడీఈలు దుర్గా శ్రీనివాస్, మాణిక్యాలు, ఏఈలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వద్దు.. జూట్ బ్యాగులే ముద్దు

చెత్తపై అవగాహన కల్పిస్తున్న చైర్ పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

హుస్నాబాద్‌టౌన్, మార్చి 7: ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్ బ్యాగులు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని 4వ వార్డులో తడి, పొడిచెత్తపై బేసిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. తడి, పొడిచెత్తకు సంబంధించి చెత్తబుట్టలను అందజేశారు. చెత్తను మురుగు కాల్వల్లో వేయవద్దని సూచించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలఎల్లం, బేసిల్ ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్ పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

చౌడుతండాలో భోగ్‌భండార్ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన నాయకులు

అక్కన్నపేట, మార్చి 7: మండల కేంద్రం పరిధిలోని చౌడుతండాలో ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో గురువారం గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, గిరిజన పూజారి రమేశ్ పర్యవేక్షణలో బోగ్‌భండార్ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలునాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, కేడం లింగమూర్తి, బొలిశెట్టి శివయ్య, ముత్యాల సంజీవరెడ్డి, ఎగ్గిడి అయిలయ్య, భూక్య రమేశ్ నాయక్ పాల్గొన్నారు.

పార్థివేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

గజ్వేల్, మార్చి 7: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ పార్థివేశ్వరాలయంలో గురువారం ఆలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పరామర్శ..



బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

వర్గల్,మార్చి7: మండలంలోని నెంటూర్ గ్రామానికి చెందిన మాసన్‌పల్లి అశోక్(27) మృతిచెందాడు. గురువారం ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి మృతుడి కుటుంబీకులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ శ్యామలసాదుల్లాగౌడ్, మాజీ ఎంపీటీసీలు జయరాములు గౌడ్, డాకని సత్తయ్య బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, భిక్షపతి ఉన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బీడీ కమీషన్‌దారుల సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేట టౌన్, మార్చి 7 : బీడీ కమీషన్ దారుల సమస్యలను పరిష్కరించాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షుడు ఇదారి మల్లేశం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం సిద్దిపేట బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో బుధవారం కమిషన్ దారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ కమీషన్ దారులు, బీడీలు చుట్టే కార్మికుల సమస్యల సాధనకు గతం కొంత కాలంగా ప్రత్యేక పోరాటం చేస్తున్నమన్నారు. అందులో భాగంగానే సిద్దిపేట నుంచి నిజమాబాద్‌లోని బీడీ మేనిఫ్యాక్చర్ అండ్ టొబాకో అసోసియేషన్ కార్యాలయానికి వెళ్లి బీడీ కార్మికులతో కలిసి సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో కాశయ్య, ధర్మేంద్ర, శంకరయ్య,శ్రీశైలం, సత్యనారాయణ, మల్లేశం,మధు, భూమేశ్, మహేశ్, కౌసల్య,లలిత, వజ్రవ్వ ఉన్నారు.

నేడు మంత్రి పొన్నం పర్యటన

హుస్నాబాద్, మార్చి 7: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సైదాపూర్, భీమదేవరపల్లి, అక్కన్నపేట, చిగురుమామిడి, కోహెడ మండలాల్లోని శివాలయాల్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు.

నేటి నుంచి గట్టు మల్లన్న జాతర

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 7: కాకతీయుల కాలంలో నిర్మితమైన ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్‌లో గట్టు మల్లన్న ఆలయంలో నేటి నుంచి గట్టు మల్లన్న జాతరను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఇందిరమ్మ కాలనీలో మురుగు కాల్వలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

డైనేజీలు శుభ్రం.. ప్రజల హర్షం

సిద్దిపేట, మార్చి7: సిద్దిపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో రెండు నెలలుగా పారిశుధ్య నిర్వహణ సరిగా లేక డ్రైనేజీలు అన్ని మురుగుతో నిండి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి 'నమస్తే'లో వచ్చిన కథానానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసన్నరాణి వెంటనే ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలు పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ జవాన్ మల్లేశం ఆధ్వర్యంలో పారిశుధ్య పనుల్లో భాగంగా మురుగు కాల్వలను శుభ్రపరిచారు. దీంతో కాలనీప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

బెజ్జంకి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

బెజ్జంకి, మార్చి 7 : దళిత బంధు పథకంలో మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని దళిత బంధు సాధన సమితి సభ్యులు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నల్లా బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి కమిటీ సభ్యులు ఉన్నారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేత

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పాల్గొననున్న ఉమ్మడి మెదక్ జట్టు

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి7 : రాష్ట్ర స్థాయిలో నిర్వహించే హ్యాండ్‌బాల్ క్రీడా పోటీల్లో పాల్గొననున్న ఉమ్మడి మెదక్ జట్టు క్రీడాకారులకు గురువారం బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు దామెర మల్లేశం రూ.10 టవేల విలువ చేసే క్రీడా దుస్తులు అందించినట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర మల్లేశం తెలిపారు. నేటి నుంచి 10వ తేదీ వరకు వరంగల్ జిల్లా పైడిపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి బాలుర హ్యాండ్‌బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సభ్యులు అన్వర్, భూర్గు నర్సింహులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకన్న పీడీ దామెర ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

హుస్నాబాద్‌లో మొక్కజొన్నక పంటను పరిశీలిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

హుస్నాబాద్, మార్చి 7: సాగునీటి ఎద్దడితో పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం పరిహారం అందించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశా రు. గురువారం ఆయన హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించిన అనంతరం హుస్నాబాద్ విలేకరులతో మాట్లాడారు. యాసంగి సీజన్‌లో రైతులు ఎన్నో ఆశలతో ఎకరానికి రూ. 30వేల నుంచి రూ. 40వేల వరకు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేసుకున్నారని, భూగర్భజలాలు అకస్మాత్తుగా పడిపోవడంతో రైతులు వేసిన పంటలన్నీ ఎండిపోయాయన్నారు. ఎకరానికి కనీసం రూ.30వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పరిహారం ఇవ్వకుంటే రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు స్వర్ణ ఎంపిక

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 7 : మండలంలోని గాగిళ్లాపూర్‌కు చెందిన గుడిసె స్వర్ణ జాతీయ సీనియర్ మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి మెదక్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల విజయ్‌బాబు గురువారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్‌లో ఇండియన్ హ్యాండ్‌బాల్ ఫెడరేషన్, రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 52వ సీనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో స్వర్ణ ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వ తేదీ వరకు దాద్రానగర్ హవేలీలో హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సీనియర్ మహిళా హ్యాండ్‌బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరుపున ఆమె ఆడనున్నట్లు తెలిపారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కందుకూరి ఉపేందర్ గుప్తా, దామెర మల్లేశం, జిల్లా స్పోర్ట్స్ హబ్ కన్వీనర్ పాల లక్ష్మీనారాయణ అభినందించారు. గ్రామస్తులు, హ్యాండ్‌బాల్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.